Visalaandhra 10/01/14

# గడువులోగా

# పూర్తి చేస్తాం

హైదరాబాద్ (వివి) : నిర్ణీత గడువులోగా మెట్రోరైల్ పనులు పూర్తిచేసేందుకు వేగవంతంగా చర్యలు తీసుకుంటున్నామని హైదరాబాద్ మెట్రోరైల్ (హెచ్ఎంఆర్) ఎం.డి. ఎన్.వి.ఎస్.రెడ్డి అన్నారు. ట్రాఫిక్ అంతరాయం, ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రత్యామ్నాయ రహదారులను గుర్తించి, వివిధ మార్గాల్లో ట్రాఫిక్‌ను మళ్లించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గురువారం ఆయన హెచ్ఎంఆర్, ఎల్ అండ్ టి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి నాంపల్లి నుంచి న్యూ మలక్‌పేట్ వరకు జరుగుతున్న పనులను పరిశీలించారు. మెట్రోరైల్ నిర్మాణంలో తీసుకోవాల్సిన చర్యలను అధికారులకు సూచించారు. పనులు జరుగుతున్నప్పుడు ఎలాంటి అడ్డంకులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఎన్.వి.ఎన్ తెలిపారు. చాదర్‌ఘాట్‌లో బాలికల మిగతా 6లో...



(మొదటి పేజీ తరువాయి......) **పూర్తి చేస్తాం**

ప్రభుత్వ పాఠశాల భూసేకరణలో పోతుందని, స్థానికులు తెలిపారు. ప్రత్యామ్నాయంగా పాఠశాలను ఏర్పాటు చేస్తామని వారికి ఆయన చెప్పారు. చాదర్‌ఘాట్ జిహెచ్ఎంసి పార్కింగ్ యార్డులో పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. మలక్‌పేట్ రైల్వే క్రాసింగ్ దాటే విధంగా మెట్రోరైల్ ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వివరించారు. మెట్రోరైల్ పనులు జరుగుతున్న మార్గంలో రోడ్ల మరమ్మతులు చేయాలని ఆదేశించారు. మలక్‌పేట్ మార్కెట్ వద్ద ఏర్పాటు చేయనున్న స్టేషన్ పనులను వేగవంతం చేయాలన్నారు. ఎప్పటికప్పుడు ప్రణాళికలు రూపొందించాలన్నారు. అనంతరం దిల్‌సుఖ్‌నగర్, ఎల్.బి.నగర్‌లలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఉప్పల్ డిపోలో జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంలో హెచ్ఎంఆర్ చీఫ్ ఇంజనీర్ జియావుద్దీన్, ఎల్ అండ్ టి ప్రాజెక్టు డైరక్టర్ ఎం.సి. నాయుడు, జనరల్ మేనేజర్ డిఎస్ఎల్ చౌదరి, హెచ్ఆర్‌డి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విష్ణువర్ధన్‌లున్నారు.